క్లుప్తంగా

సీఎంను కలిసిన శివారెడ్డి



సీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న శివారెడ్డి

రామగుండం: పట్టణానికి చెందిన సినీ, మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి-స్వాతి దంపతులు సీఎం రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రామునిగుండాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని శివారెడ్డి కోరగా సీఎం సానుకూలంగా స్పందించారన్నారు.

పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం



రికార్డులు పరిశీలిస్తున్న అధికారి

జ్యోతినగర్: పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండొచ్చని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహ్మద్ మెరాజ్ మహమూద్ అన్నారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అటెండెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం నాన్ టీచింగ్ స్టాఫ్‌తో సమావేశమై డ్యూటీ చార్ట్, జాబ్ రోల్, యూనిఫాం సరిగ్గా నిర్వహించాలని ఆదేశించారు. వార్డెన్, స్టాఫ్‌నర్స్‌తో మాట్లాడారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదివరాహస్వామి ఆలయంలో పడిపూజ

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి ఆలయంలో మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి నాగభూషణం కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాములతో పాటు కోలేటి అంజన్న, మారుతి, వేణు పాల్గొన్నారు.

పీఎం మోదీతోనే దేశాభివృద్ధి

సుల్తానాబాద్‌రూరల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే దేశం అభివృద్ధి చెందిందని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ఎల్‌ఈడీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఉద్యోగులకు అవార్డుల ప్రదానం



ప్రశంస పత్రాలతో ఉద్యోగులు

రామగుండం: సావిత్రిబాయిపూలే జయంతి పురస్కరించుకొని బుధవారం అంతర్గాం మండల పరిధిలోని ఉద్యోగ, ఉపాధ్యాయులను ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఇందులో ఐసీడీఎస్ అంతర్గాం మండల సూపర్‌వైజర్ అంజలి, అంగన్‌వాడీ టీచర్లు పెండ్యాల విమల, ధనశ్రీ, జ్యోతి, లలిత, శిరీష, గాయత్రి పాల్గొన్నారు.

అడవిశ్రీరాంపూర్‌లో గణిత మేళా



చార్ట్స్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్ జెడ్పీ పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు గణిత మేళా కార్యక్రమం నిర్వహించారు. గణితంలో విద్యార్థులు తయారు చేసిన చార్ట్స్, ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ గణిత మేళాలో ప్రతిభ చూపిన విద్యార్థులను స్థానిక హెచ్‌ఎం ఇరుగురాల ఓదెలు, ఎంపీటీసీ దొడ్డ గీతరాణిబాలాజీ అభినందించారు. జ్ఞాపికలు అందించారు. పాఠశాల కమిటీ చైర్మన్ చక్రపాణి, పోషకులు అశోక్, ఉపాధ్యాయులు పెరుక శ్రీధర్‌రావు, మహిపాల్‌రెడ్డి, రాజయ్య, రజిత, రాంరెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

యాసంగి సాగు కష్టమే!



ట్రాక్టర్‌తో చదును చేయిస్తున్న రైతు (ఫైల్)



పొలంలో ఇసుక కుప్పలు

- మానేరు ఉధృతికి మండలంలో 3800కిపైగా ఎకరాల్లో ఇసుక మేటలు
- పంట నష్టం చదును కోసం రూ.లక్షల్లో ఖర్చు

ముత్తారం: గతేడాది కురిసిన భారీ వర్షాలు.. మానేరు ఉధృతి రైతన్నకు కన్నీళ్లు మిగిల్చాయి. వానాకాలం పంట వేసిన కొన్నిరోజుల్లోనే అప్పుడు కురిసిన వర్షానికి మానేరు ఉప్పొంగడంతో ఆ పరివాహక ప్రాంతంలోని వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు వేశాయి. ప్రకృతి కన్నెర్రకు రైతులు విలవిలాడుతున్నారు. పెట్టుబడి నేలపాలై పంట నష్టం జరిగినా కనీసం పరిహారం ఊసే ఎత్తలేదు. పొలాల్లో వేసిన ఇసుక మేటలు తీయడానికి ఇటీవల గ్రామ పంచాయతీ, జలభూగర్భ గనులశాఖ ఆధ్వర్యంలో ఆ పనులను ఓ కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. ఈ క్రమంలో సంబంధిత కాంట్రాక్టర్ ఇసుక మేటలు తీస్తూ భూమిని చదును చేస్తున్నారు. ఇసుక మేటలు తీసిన రైతుసాగుకు నీళ్లు వేయడంతో వెనుక భాగంలోని రైతులకు బాట లేక ఇసుక మేటలు అలాగే మిగలడంతో ఈ యాసంగి పంట సాగుకూడా కష్టమని రైతులు ఆందోళన చెందుతున్నారు.

3800పైగా ఎకరాల్లో ఇసుక మేటలు

ముత్తారం మండలం మానేరు పరివాహక ప్రాంతం గ్రామాలైన పారుపల్లి, ముత్తారం, ఓడేడ్, అడవిశ్రీరాంపూర్, ఖమ్మంపల్లిలో మానేరు ఉధృతికి సుమారు 3800పైగా వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు వేశాయని అధికారులు అంచనాలు తయారు చేశారు. అత్యధికంగా ఓడేడ్, ఖమ్మంపల్లిలో స్వల్పంగా పంటనష్టం జరిగింది. మండలంలోని ఓడేడ్‌లో సుమారు 850పైగా ఎకరాల్లో మానేరు ఉధృతితో ఇసుక మేటలు వేశాయి. పంట నష్టం జరిగినా.. ప్రభుత్వం నుంచి రూపాయి రాలేదని, ఇసుక మేటలను తొలగించాలంటే రైతులకు ఆర్థికభారం పడుతోందని గ్రామ పాలకులు, పెద్దలు రైతుకు మేలు చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు మైనింగ్, గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారుల సహకారంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పొలాల్లోని ఇసుక మేటల తొలిగింపు పనులను ఓ కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. కాంట్రాక్టర్ దగ్గర నుంచి నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.5వేలు ఇవ్వాలని ఓ పాలకుడి వర్గీయులు, లేదు ఎస్సీకాలనీ నుంచి మానేరు వరకు రోడ్డు వేయాలని మరో పాలకుడి వర్గీయుల మధ్య పోరు జరిగింది. ఇదివరకు ఏ రైతుకు కూడా డబ్బులు ఇవ్వలేదని బాధిత రైతులు చెప్తున్నారు. తమ పొలంలోని ఇసుక మేటలు తొలగించుకున్న ఓ పాలకుడే కింది పొలంలోకి వెళ్లకుండా సాగునీరు వేయడం, ఈయన మార్గంలోనే మరికొందరు రైతులు నడవడంతో కింది రైతులకు బాటలేక ఇసుక మేటలు అలాగే ఉన్నాయి. అధికారులు, పాలకులు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

ఆర్థికంగా నష్టపోయా



మానేరు ఉప్పొంగడంతో నాకున్న 8ఎకరాల భూమిలో ఇసుక కుప్పలు పేరుకుపోయాయి. పొలం నాటు వేసి మందు కూడా వేశాక వర్షాలతో నష్టపోయాను. నాకున్న ట్రాక్టర్ సైతం ఇసుక కుప్పలో మునిగింది. పెట్టుబడి రూ.1.50లక్షలు ఖర్చయ్యింది. ఇసుక మేటలు తీయడానికి ప్రభుత్వ అధికారుల ఒప్పందంతో చదును చేసినా.. సాగుకు అనుకూలంగా మల్చుకోవడానికి రూ.లక్షకు పైగా ఖర్చయింది. **– ఐత రాజు, బాధిత రైతు**

పేద రైతులను పట్టించుకోరా?



నాకున్న ఎకరం పదిహేను గుంటల భూమిలో ఇసుక మేటలు ఉన్నాయి. పలుకుబడి ఉన్న రాజకీయ రైతులు ముందుగా వారి భూముల్లోని ఇసుక మేటలను తొలిగించుకొని కింది భూములకు వెళ్లకుండా నీరు వదలడంతో మాపేద రైతుల భూములు మళ్లీ బీడుగా ఉంటాయి. మాలాంటి పేద రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

– సుదాటి సంపత్‌రావు, రైతు

ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యం

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లిలోని సుభాష్‌నగర్‌లో బుధవారం ప్రజాపాలన దరఖాస్తులను కమిషనర్ వెంకటేష్‌తో కలిసి స్వీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు సర్కార్ కట్టుబడి ఉందన్నారు. కౌన్సిలర్లు సుభాష్‌రావు, సంపత్, అమ్రేశ్ ఉన్నారు.

కట్టమైసమ్మ ఆలయ పనులు ప్రారంభం

పెద్దపల్లిలోని ఎల్లమ్మ చెరువుకట్ట సమీపంలో బుధవారం కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విజయరమణారావు భూమిపూజ చేశారు. శివాలయ అర్చకులు శ్రీనివాసశర్మ, రజకసంఘ నాయకులు శ్రీనివాస్, జగదీశ్, తిరుపతి, వెంకటేశం, రామ్మూర్తి, మల్లయ్య, మారయ్య, రాయగట్టు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారుల ఎంపికకే ప్రజాపాలన

జూలపల్లి: ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలకు గ్రామాల్లోని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని కుమ్మరికుంటలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు, మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, ఎంపీడీవో వేణుగోపాలరావు, తహసీల్దారు బషీరొద్దీన్, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్ యాదవ్, ఏవో ప్రత్యూష, ఏపీవో సదానందం, కార్యదర్శులు అంజలీధర్, శరత్, రవీందర్‌రెడ్డి, రవీందర్‌రావు, ఈర్ల స్వామి పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: రశీదు అందిస్తున్న ఎమ్మెల్యే

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

సుల్తానాబాద్‌రూరల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అర్హులందరికీ అందుతాయని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని సుద్దాల, మంచిరామి గ్రామాల్లో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యాసంగి పంటలకు సాగునీరు కొరత లేకుండా చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే గొల్లపల్లి, కనుకుల, సాంబయ్యపల్లిలో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కాసర్ల అంజలి, రాజమల్లు, బండారి రమేశ్, పోలు అంజయ్య, శ్రావణ్, జెడ్పీటీసీ స్వరూపరాణి, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: పట్టణంలోని 9వ వార్డు, మండలంలోని కాట్నపల్లిలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఊరేగించారు. వేణుగోపాల స్వామి, రామాలయాల్లో పూజలు చేశారు.

ఎన్టీపీసీ పీటీఎస్‌లో..

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లో అయోధ్య రామయ్య అక్షింతల శోభాయాత్రను బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. టౌన్‌షిప్ వీధుల్లో ఊరేగించి అక్షింతలను అర్చకుల మధ్య భక్తులకు పంపిణీ చేశారు.



సుల్తానాబాద్: కాట్నపల్లిలో ఊరేగింపు

కొత్తపల్లికి చేరిన అక్షింతలు

పెద్దపల్లిరూరల్: అయోధ్యరాముడి అక్షింతలు బుధవారం పెద్దపల్లి మండలం కొత్తపల్లికి చేరాయి. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గడపగడపకూ రాములోరి అక్షింతలు అందజేశారు.

కార్మిక కబడ్డీ పోటీలను విజయవంతం చేయండి

మంథని: పట్టణంలో ఈ నెల 18 నుంచి 21 వరకు నిర్వహించనున్న కార్మిక కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని గౌతమి అసంఘటిత కార్మిక సంఘం వ్యవస్థాపకుడు కొండేల మారుతి కోరారు. బుధవారం మంథని అంబేడ్కర్ చౌరస్తాలో కబడ్డీ పోటీల ఫ్లెక్సీని హమాలీ సంఘం కార్యదర్శి రంగు శంకర్ ఆవిష్కరించారు. ఆసక్తి గల కార్మికులు రూ.300 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయి కార్మికులు మాత్రమే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. హమాలీలు, ఆటో యూనియన్ డ్రైవర్లు, మిల్లులు, పెట్రోల్ బంక్‌లో పనిచేసే వారితో లేబర్ యాక్టులోబడిన కార్మికులు పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. షరీఫోద్దీన్, కొెట్టె సురేశ్, బూడిద గణేశ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

లే అవుట్‌కు అనుమతి ఇవ్వలేదు

రామగుండం: అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా గృహ నిర్మాణాల నిమిత్తం లే-అవుట్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కార్యదర్శి రమ్య సదరు స్థలం వద్ద ప్రత్యేకంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. గ్రామ శివారులోని సర్వే నెం.136బీ 1/1/12, 1421/1/1/13లలో జీవో నెం.67 ప్రకారం అక్రమ లేఅవుట్‌కు భూమిని సిద్ధం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. దీనికి పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి లేదని, ఇందులో ఎవరైనా స్థలం కొనుగోలు చేసి గృహ నిర్మాణం చేపడితే ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేస్తామని కార్యదర్శి స్పష్టం చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ముత్తారం: ఆధునిక కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ముత్తారం ఎస్సై మధుసూదన్‌రావు సూచించారు. బుధవారం మండలంలోని ధర్యపూర్‌లోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు విశేష స్పందన

ఓదెల: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలనకు విశేష స్పందన లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గొస్కె రాజేశం అన్నారు. బుధవారం ఓదెలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ ఆవుల ముక్తేశ్వర్, నాయకులు మాధవరెడ్డి, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

రైతులు వివరాలు సమర్పించండి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు పూర్తి వివరాలతో 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకున్న వారికి రైతుబంధు పథకం వర్తిస్తుందని బుధవారం మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి హరీశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామాల వారీగా దరఖాస్తు చేసుకోవాల్సిన వారి పేర్లను వెల్లడించారు. ఇందులో అంతర్గాం-2, బ్రాహ్మణపల్లి-5, గోలివాడ-15, లింగాపూర్-2, ముర్మూర్-3, రాయదండి-5గురు రైతులు వివరాలు సమర్పించాల్సి ఉందన్నారు. రైతుబంధు పథకం పొందాల్సిన వారు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాల జిరాక్స్ కాపీలను రైతుభవన్‌లో 5లోగా సమర్పించాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ధర్మారం నాయకులు

ధర్మారం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని బీజేపీ ధర్మారం మండల నాయకులు మంగళవారం కలిసి పార్టీ స్థితిగతులపై చర్చించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మండలంలో వికసిత్ భారత్ సంగ్రమ యాత్ర కార్యక్రమాల గురించి వివరించారు. మండలంలో పార్టీ పరిస్థితిపై కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లినట్లు బీజేపీ కిసాన్‌మోర్చా నియోజకవర్గ కన్వీనర్ తీగుళ్ల సతీశ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సందనవేని లక్ష్మణ్‌యాదవ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కుందేళ్ల కిరణ్, ఐటీసెల్ కన్వీనర్ కొక్కుల బాలకృష్ణ, కేశవేని నాగరాజు, వెంకటేశ్, కొమురేష్, ప్రణీత్‌తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండురోజులు నీటి సరఫరాలో అంతరాయం

గోదావరిఖని: ఆర్జీ-1 సీఎస్పీ వద్ద పైపులైన్ల మరమ్మతు పనుల మూలంగా రెండురోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ తెలిపారు. ఈ నెల 4, 5వ తేదీల్లో నీటి సరఫరాలో ఇబ్బంది ఏర్పడుతున్న క్రమంలో యైటింక్లయిన్‌కాలనీ, పోతన కాలనీ వాసులు నీటిని పొదుపుగా వాడుకుని సంస్థకు సహకరించాలని కోరారు.

పేదల సంక్షేమానికే ప్రజాపాలన



దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ దేవక్క

రామగిరి: ప్రతి నిరుపేద కుటుంబం సమస్య పరిష్కరించి, వారి సంక్షేమం కోసమే ప్రజాపాలన నిర్వహిస్తున్నామని ఎంపీపీ ఆరెల్లి దేవక్క అన్నారు. బుధవారం మండలంలోని కల్వచర్ల, లద్నాపూర్, లొంకకేసారం గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కల్వచర్లలో 1634, లద్నాపూర్‌లో 652, లొంకకేసారంలో 178 దరఖాస్తులు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారులు సాయినాథ్, పూర్ణచందర్, తహసీల్దారు రాంచందర్‌రావు, ఎంపీడీవో రమేశ్, ఏవో మోహన్, సర్పంచ్‌లు గంట పద్మ, బడికల విజయ, ఎండీ.మంజూర్, ఎంపీటీసీలు కొట్టె సందీప్, ఎంపీవో భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్‌రెడ్డి, ఏపీఎం స్వరూపరాణి, ఆర్ఐ రాజాబాబు, ఏఈవో అరవింద్, సెక్రటరీలు శ్రీనివాస్, అమల పాల్గొన్నారు.

దేశానికి వెలుగునిచ్చిన సావిత్రిబాయి పూలే



భూమిపూజ చేస్తున్న పుట్ట మధు

మంథని: సావిత్రిబాయి పూలే దేశానికి వెలుగునిచ్చిన మహనీయురాలని జెడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం ఆమె జయంతి సందర్భంగా మంథనిలోని పోచమ్మవాడ డబుల్ బెడ్‌రూం కాలనీలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కాలనీలో సావిత్రిబాయి పూలే విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు తగరం శంకర్‌లాల్, గర్రెపల్లి సత్యం, పెగడ శ్రీనివాస్, వేల్పుల గట్టయ్య ఉన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషి



సన్మానిస్తున్న చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్

సుల్తానాబాద్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివద్ధిలో ముందుండి రైతుల పక్షపాతిగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. బుధవారం సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని సింగిల్‌విండో కార్యాలయ భవనంలో కార్యవర్గ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్‌తో పాటు డైరెక్టర్లు, సంఘ ఉద్యోగులు, సిబ్బంది ఎమ్మెల్యేను సన్మానించారు. సంఘం డైరెక్టర్స్ పన్నాల రాములు, ఉస్తేం గణేశ్, సురేశ్‌రెడ్డి, గోపాల్, ఓదెలు, లచ్చయ్య, సుగుణాఆకర్, రాజయ్య, పద్మ, పోచమ్మ, కమలమ్మ సీఈవో బూరుగు సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎస్ఈ సుదర్శనం

కమాన్‌పూర్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎస్ఈ బొంకూరి సుదర్శనం అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపరిపాలన గ్రామ సభను ఎస్ఈ బుధవారం సందర్శించారు. గృహజ్యోతి పథకం వర్తించాలంటే ఇంటింటికీ తప్పనిసరిగా కరెంట్ మీటర్ ఉండాలని సూచించారు. అనంతరం జూలపల్లిలో విద్యుత్ సమస్యలను పరిశీలించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్ఈ వెంట ఏవో లక్‌పతి, ఏఈ రాజేంద్రకుమార్, ఏఏవో రఘుపతి రెడ్డి ఉన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం



రామగిరి: నివాళి అర్పిస్తున్న జీఎం సుధాకర్‌రావు



గోదావరిఖనిటౌన్: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..



ముత్తారం: జూనియర్ కళాశాలలో..

రామగిరి: దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని ఆర్జీ-3 జీఎం ఎస్.సుధాకర్‌రావు అన్నారు. బుధవారం ఆమె జయంతి వేడుకలను జీఎం కార్యాలయంలో నిర్వహించారు. కాగా జీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ఆమెకు నివాళి అర్పించారు. కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలో, సెంటినరీకాలనీ హిల్‌ఫోర్ట్ స్కూల్‌లో, బేగంపేట సాయి ప్రగతి పాఠశాలలో మహిళా టీచర్ల ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్‌పటేల్ నివాళి అర్పించారు.

ఫెర్టిలైజర్‌సిటీ: కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి ట్రస్ట్ నిర్వాహకురాలు సోమారపు లావణ్య నిర్వహించారు.

ముత్తారం: ముత్తారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి జరుపుకున్నారు.

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని పలు విద్యాలయాల్లో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడ చక్రపాణి ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో నివాళి అర్పించారు.

జ్యోతినగర్: మేడిపల్లి సెంటర్‌లో కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు కంది ఆంజనేయులు ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కాంగ్రెస్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరణ



మంథని: దరఖాస్తు అందిస్తున్న వృద్ధుడు



ఫెర్టిలైజర్‌సిటీ: గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తులు



సుల్తానాబాద్‌లో..

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలపై మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ శివయ్య ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు.

కమాన్‌పూర్: మండలంలోని కమాన్‌పూర్, పెంచికల్‌పేట గ్రామాల్లో గ్రామసభలను బుధవారం అధికారులు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.

ముత్తారం: మండలంలోని లక్కారంలో 716, కేశనపల్లిలో 873 దరఖాస్తులు వచ్చాయి.

మంథని: మున్సిపల్ పరిధిలో 5, 12వ వార్డుల్లో 755 దరఖాస్తులు, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా 56 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఓదెల: మండలంలోని శానగొండ, మడక, నాంసానిపల్లె గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు.

సుల్తానాబాద్: ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. బుధవారం పట్టణంలోని తొమ్మిది, పది వార్డుల్లో దరఖాస్తులు స్వీకరించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని అంగడిబజారులో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు వచ్చిన ప్రజలకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచితంగా జిరాక్స్ సేవలు అందించారు.

కాంగ్రెస్‌తోనే ఉద్యమకారులకు స్థానం

రామగిరి: కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించబడుతుందని ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ కల్వచర్లలో దరఖాస్తులు అందజేశారు.